ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం 14 మార్చి 2018 .. 16 పేజీలు

# సాంకేతికతను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దాలి

## జేఎన్‌టీయూకే వీసీ వీఎస్ఎస్ కుమార్

వెంకట్‌నగర్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా నేటి విద్యార్థులను తీర్చిదిద్దాలని జేఎన్‌టీయూకే వీసీ వీఎస్ఎస్ కుమార్ అన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ అంశంపై ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టరేట్ అధ్వర్యంలో జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మంగళవారం వర్సిటీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప కులపతి వి.ఎస్.ఎస్.కుమార్ , గౌరవ అతిథులుగా ఐఐఎం ఇండోర్ నుంచి ప్రొఫెసర్ ఎస్.ఎం.కె.భట్టా, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జె.వి.ఆర్. మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ కుమార్ మాట్లాడుతూ కేవలం అధ్యాపకులు సబ్జెక్టునే కాకుండా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేలా, నూతన పరిశోధనాంశాలపై పట్టు సాధించగలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తద్వారా వారు ప్రపంచీకరణ సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అధికంగా వినియోగిస్తున్నారన్నారు. వీటి ద్వారా సైబర్ నేరాలను అదుపు చేసే వీలు కలుగుతుందన్నారు. ఐఐఎం ఇండోర్ ప్రొఫెసర్ ఎస్.ఎం.కె భట్టా మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థతో సమాజంలో మారుతున్న అంశాలు, వివిధ రకాల సమస్యలకు లభించే పరిష్కారాలపై అవగాహన కల్పించారు.

సాక్షి 24/7
తూర్పుగోదావరి బుధవారం 14-3-2018

# క్లౌడ్ కంప్యూటింగ్‌పై వర్క్‌షాపు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూకే వీసీ కుమార్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో మంగళవారం క్లౌడ్ కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. జేఎన్‌టీయూకే వీసీ వీఎస్ఎస్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేవలం అధ్యాపకులు సబ్జెక్టులనేగాకుండా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేలా నూతన పరిశోధన అంశాలపై పట్టు సాధించగలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తద్వారా ప్రపంచీకరణ సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొంటారని, ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూంటింగ్, సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అధికంగా వినియోగిస్తున్నారన్నారు. వీటి ద్వారా సైబర్ నేరాలను అదుపు చేసేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. ఐఐఎ ఇండోర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఎంకే భట్టా సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ వల్ల సమాజంలో మారుతున్న అంశాలు, వివిధ రకాల సమస్యలు, వాటి పరిష్కారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంక్యూబేషన్ ప్రోగ్రాం డైరక్టర్ జేవీఆర్‌మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.